## 5 శాతం రాయితీతో ఇంటి పన్ను చెల్లించాలి

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 2 : 2024-2025 ఆర్థిక సంవత్సరానికి ఇంటి పన్నులు 5 శాతం రాయితీతో ఈ నెల 30లోపు చెల్లింపునకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇంటి పన్నును బిల్ కలెక్టర్లకు లేదా ఆన్‌లైన్ EMUNICIPAL.TELANGANA.GOV.IN లేదా కార్యాలయంలో చెల్లించాలని సూచించారు.

### సద్వినియోగం చేసుకోవాలి..

ఘట్‌కేసర్,ఏప్రిల్2: పన్నుల చెల్లింపులో ప్రభుత్వం కల్పించిన రాయితీని ప్రజలు ఉపయోగించుకొని.. ఈనెల చివరి వరకు పూర్తి స్థాయి పన్నులు చెల్లించాలని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కమిషనర్ ఎండి సాబేర్ అలీ ప్రజలను కోరారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి వసూలైన పన్నుల వివరాలను ఆయన వివరించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో రూ.5కోట్ల,98లక్షల,95వేలు రావల్సి ఉండగా, మార్చి 31 వరకు రూ.3కోట్ల,70లక్షల,40వేలు వసూలు అయినట్లు వివరించారు. మిగతా రూ.2కోట్ల,28లక్షల,55 వేలను వసూలు చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పన్నుల చెల్లింపునకు ప్రభుత్వం కల్పించిన 5శాతం రాయితీని ప్రజలు ఉపయోగించుకొని ఏప్రిల్ చివరి వరకు చెల్లించాలని ఆయన కోరారు.

# బహుజన వీరుడు పాపన్న గౌడ్

- పలు ప్రాంతాల్లో ఘనంగా పాపన్నగౌడ్ వర్ధంతి.. నివాళులర్పించిన ఎమ్మెల్యే మర్రి, నేతలు, గౌడ సంఘం నేతలు



గౌతంనగర్ డివిజన్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్



చిలుకానగర్ డివిజన్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 2: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్పించేందుకు, మినీ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్‌తో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మురుగేశ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, తెలంగాణ కల్లుగీత పారిశ్రామిక సంఘం నాయకులు ఐలయ్య గౌడ్, మిట్టపల్లి విజయ్ గౌడ్, బండమీది కనకరాజు గౌడ్, చింత మల్లేశ్‌గౌడ్, బత్తిని నర్సింహా గౌడ్, చందర్‌గౌడ్, పరశురాం గౌడ్, ఆంజనేయ గౌడ్, గౌడ సంఘం సభ్యులు, బీఆర్‌ఎస్ నేతలు పర శురాం రెడ్డి, జేపీసీ వెంకన్న, రావుల అంజయ్య, శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

- నేరేడ్‌మెట్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా నేరేడ్‌మెట్ పాపన్న గౌడ సేన అధ్యక్షుడు జూలకంటి సాయికృష్ణ గౌడ్, తదితరులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాపన్న గౌడసేన జనరల్ సెక్రటరి అల్లాడి సాయి చంద్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్ జూలకంటి జైరాంగౌడ్, గంగిశెట్టి శ్రీధర్ గౌడ్, జూలకంటి జనార్దన్‌గౌడ్, జూలకంటి రాజు గౌడ్, కందుకూరి మహేశ్‌గౌడ్ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఈసీఐఎల్ చౌరస్తాలో ..


చర్లపల్లి, ఏప్రిల్ 2 : దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన ఏకైక యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్‌గౌడ్, ముత్యం ముఖేశ్‌గౌడ్, ఈసీఐఎల్ రిటైర్డ్ జీఎం శ్రీనివాస్‌గౌడ్, ప్రతినిధి పాండాల శివకుమార్‌గౌడ్‌లు పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్, ఈసీఐఎల్ చౌరస్తాలో పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించిన అనంతరం పాపన్న చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాపన్న గౌడ్ ఆశయ సాధనలో భాగంగా గౌడ కులస్థులు ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గౌడ్స్ సం క్షేమ సంఘం ప్రతినిధులు కోళ్ల ఈశ్వర్‌ప్రసాద్, పనగట్ల చక్రపాణిగౌడ్, బుడంపల్లి రఘుపతిగౌడ్, సందీప్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, గంధమల్ల రాముగౌడ్, శ్రీకాంత్ గౌడ్, రవీందర్‌గౌడ్, సుధీర్‌బాబు, ఏడుకొండలుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని చిన్న చర్లపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి స్థానికులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నా యకులు బాల్‌రెడ్డి, సానెం రాజుగౌడ్, భానుచందర్, సదానందం, నర్సిరెడ్డి, ముత్యాలు, వెంకట్‌రెడ్డి, పాండు, విజయ్, శ్రీనివాస్, కరుణాకర్, రహమాన్,సంధ్య, వాణిశ్రీ, సుజాత పాల్గొన్నారు.

### చిరస్మరణీయులు..

మల్కాజిగిరి, ఏప్రిల్ 2: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిరస్మరణీయులని గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణరావు గౌడ్ అన్నారు. మంగళవారం ఓల్డ్ అల్వాల్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నేమూ రి సాయిరాం గౌడ్, రాజుగౌడ్, భాస్కర్‌గౌడ్, మారుతిగౌడ్, సాయిచరణ్‌గౌడ్, మల్లికార్జున్‌గౌడ్ పాల్గొన్నారు.

- రామంతాపూర్, మార్చి 3 : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని ఉప్పల్ చిలుకానగర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నేర్దం భాస్కర్‌గౌడ్, సత్యరాజ్‌గౌడ్, శ్రవణ్‌కుమార్‌గౌడ్, నవీన్‌గౌడ్, అంబటి జగదీశ్‌ము దిరాజ్, పరమేశ్, సోమయ్య గౌడ్, ఉపేందర్, ధర్మారెడ్డి పాల్గొన్నారు.



మాజీ మంత్రి కేటీఆర్ నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న భద్రారెడ్డి

## బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా భద్రారెడ్డి

మేడ్చల్, ఏప్రిల్ 2 : బీఆర్‌ఎస్ మేడ్చల్ మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా చీదు వీరాభద్రారెడ్డి నియామకమయ్యారు. పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్నందుకు గుర్తింపుగా ఆయనను కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. ఈ మేరకు జారీ చేసిన నియామక పత్రాన్ని మంగళవారం శామీర్‌పేట మండలం, ఆలియాబాద్‌లో జరిగిన బీఆర్‌ఎస్ నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా భద్రారెడ్డి మాట్లాడుతూ.. తనను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను శక్తివంచనలేకుండా నిర్వర్తించి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తే చర్యలు

మేడ్చల్, ఏప్రిల్ 2 : ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో లైసెన్స్ లేకుండా వ్యా పారం నిర్వహిస్తున్న సంస్థల ను మంగళవారం కమిషనర్ సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురపాలక సంఘ చట్టం 2019 ప్రకారం విధిగా ట్రేడ్ లైసెన్స్ ఉండాలన్నారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఏడు రోజుల్లో లైసెన్స్‌లు లేని ప్రతి ఒక్కరూ పొందాలని ఆయన సూచించారు. ఆన్‌లైన్ ద్వారా నేరుగా కూడా లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకొని, పొందవచ్చన్నారు. అయితే తప్పుడు కొలతలు నమోదు చేసినట్టు గుర్తిస్తే 25 రెట్ల జరిమానా ఉంటుందని ఆయన చెప్పారు. కమిషనర్‌వెంట ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



వ్యాపార సంస్థను సీజ్ చేసిన అధికారులు



మాట్లాడుతున్న జవహర్‌నగర్ కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి

## అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం

జవహర్‌నగర్, ఏప్రిల్ 2: అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన భవంతులను అడ్డంగా కూల్చివేస్తామని జవహర్‌నగర్ కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి హెచ్చరించారు. కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవార అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ టీంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేద ని, ఎంతటివారివైనా కూల్చివేస్తామని అన్నారు. ఇంటి నిర్మాణదారులు అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎఫ్‌వో రంజిత్‌కుమార్‌రెడ్డి, ఎస్సై అనిల్‌కుమార్‌యాదవ్, జూనియర్ అసిస్టెంట్ పాండు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ప్రారంభం



నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం, రాంపల్లిలో మంగళవారం మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను కమిషనర్ రాజేందర్ కుమార్ ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరూ వాటర్ బాటిళ్లను వెంట తీసుకుని వెళ్లాలని, నీటిని వృథా చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ రఘు, అధికారులు రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. - మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 2

## మహిళా సాధికారత సాధించాలి

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 2: విద్యార్థినులు అందరూ చదువుకొని ఉద్యోగాలు సాధించి, మహిళా సాధికారత సాధించాలని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ త్రిపురనేని వెంకటరత్నం అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని ఆకాంక్షించారు. అన్ని రకాల చట్టాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ వుమెన్‌లో లీగల్ అవేర్‌నెస్ క్యాంపెయిన్‌ను మంగళవారం నిర్వహించారు. లీగల్ ఎయిడ్ క్లినిక్, దుర్గాసేవా స్రవంతి, లీగల్ అండ్ సైకలాజికల్ కౌన్సెలింగ్ సెల్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటరత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. నిత్య జీవితంలో మహిళలు ఎదుర్కొనే సమస్యలన్నింటికీ చట్టపరంగా పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ పి. రజని, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఝాన్సీరాణి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కరుణాదేవి, డీడీఎంఎస్ లీగల్ ఎయిడ్ సెంటర్ ఫర్ వుమెన్ చైర్‌పర్సన్ విజేత, లీగల్ అండ్ సైకలాజికల్ కౌన్సెలింగ్ సెల్ కన్వీనర్ డాక్టర్ వై. వసుంధర, న్యాయవాదులు కృష్ణవేణి, సరళారెడ్డి, గీతకుమారి, కరుణ, జ్యోతి, రాజా, సుభద్రమ్మ హాజరయ్యారు.



కీసర మండలంలో నీళ్లులేక ఎండిపోయిన వరి

## నీళ్లులేక పంట ఎండుముఖం

కీసర, ఏప్రిల్ 2: భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోవడంతో రైతులు సాగుచేసిన వరి పంటలన్నీ ఒక్కసారిగా ఎండుముఖం పట్టాయి. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయం చల్లాగా ఉండేదని.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పంటలన్నీ ఒక్కసారిగా ఎండుముఖం పట్టాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పట్ట కళ్లముందే ఎండిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో లబోదిబో మొత్తుకుంటున్నారు. కీసర మండల కేంద్రంలోని పెద్దమ్మ చెరువు వెనుకభాగంలో చాలామంది రైతులు సాగుచేసిన వరిపంటలు ఒక్కసారిగా ఎండిపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గత పది సంవత్సరాల నుంచి ఒక్కసారిగా కూడా కరువు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కరువు వచ్చి పంటలన్నీ ఎండిపోతున్నాయని.. ఎండిపోయి న రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు నిధులు మంజూరు చేయాలి



జిల్లా కలెక్టరేట్‌లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు అధికారికంగా నిధులను మంజూరు చేయాలంటూ వినతిపత్రాన్ని అందిస్తున్న మండల అంబేద్కర్ సంఘం నేతలు

కీసర, ఏప్రిల్ 2: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు అధికారికంగా నిధులను మంజూరు చేయాలంటూ కీసర మండల అంబేద్కర్ సంఘం నేతలు మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. కీసర మండల అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, బక్కని కుమార్, సంయుక్త కార్యదర్శి సంతోష్, నవీన్‌లు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం తరపున నిధులను అందిస్తే బాగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందన్నారు.

## గ్యాస్ లీకేజీ బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం




గ్యాస్ లీకేజీ బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్

జవహర్‌నగర్, ఏప్రిల్ 2: గ్యాస్ లీకేజీ ఘటనలో సర్వం కోల్పోయిన కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కార్పొరేషన్‌లోని జ్యోతిరావుకాలనీలోని గ్యాస్ లీకేజీ బాధిత కుటుంబాన్ని పరామర్శించి.. వారికి మనోధైర్యం నింపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గ్యాస్ లీకేజీ దుర్ఘటనలో ఇంటి రేకులు ఎగిరిపోవడం, కుమారుడికి తీవ్ర గాయాలవ్వడం కలిచివేసిందని అన్నారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి.. ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ రామాంజనేయ ఆలయ కమిటీ ఎన్నిక

జవహర్‌నగర్, ఏప్రిల్ 2: శ్రీ రామాంజనేయ ఆలయ నూతన కమిటీని ఎన్నుకోవడం అభినందనీయమని మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ వికలాంగుల కాలనీలో శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ రామాంజనేయ ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంతోష్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భిక్షపతి, ఉపాధ్యక్షులుగా నరేందర్‌యాదవ్, పున్నంచారి, ప్రవీణ్, జనరల్ సెక్రటరిగా శంకర్, జాయింట్ సెక్రటరిగా కృష్ణమచారి, క్యాషియర్‌గా కార్తిక్‌రెడ్డి, సభ్యులుగా రవికుమార్, శంకర్‌గౌడ్, చెన్నారెడ్డి, కుర్ర రాజు, శ్రీనివాస్, వెంకటేష్, వేణుగోపాల్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలంతా భక్తిమార్గంలో నడవాలని కోరారు. ఈ మేరకు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుడి కుటుంబీకులకు ఆర్థికసాయం



కీసర, ఏప్రిల్ 2: స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని కీసర మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్తా తెలిపారు. కీసర మండల కేంద్రంలో మల్యాల బుచ్చమ్మ అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం ఆయన..వారి కుటుంబీలకు కలిసి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబీలకు రూ.5వేలను అందించారు.

### ఆయకట్టు పరిశీలన..

శామీర్‌పేట, ఏప్రిల్ 2 : నీటి పారుదల శాఖ అధికారులు మంగళవారం శామీర్‌పేట మండలంలో పర్యటించారు. చెరువు కింద పండే ఆ యకట్టును పరిశీలించారు. మండలంలోని శామీర్‌పేట, ఆలియాబాద్, జగన్‌గూడ గ్రామాలతోపాటు పక్కనే ఉన్న యాదాద్రి -భువనగిరి జిల్లా బొమ్మల రామా రం మండలంలో ఆయకట్టును పరిశీలించారు. డీఈ ఈ శ్రీనివాస్, ఏఈఈ ప్రశాంత్, వర్క్ఇన్‌స్పెక్టర్ వాసుదేవ పాల్గొన్నారు.



మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కీసర మండల బీఆర్‌ఎస్ నేతలు

## సమావేశానికి తరలివెళ్లిన బీఆర్‌ఎస్ నేతలు

కీసర, ఏప్రిల్ 2 : మేడ్చల్ నియోజకవర్గ సమావేశానికి కీసర మండలం నుంచి భారీ సంఖ్యలో బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గస్థాయి సమావేశాన్ని మేడ్చల్‌లో నిర్వహించారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పిలుపుమేరకు భారీ ఎత్తున కీసర మండలం నుంచి బీఆర్‌ఎస్ నేతలు తరలివెళ్లారు. జై కేసీఆర్, జై తెలంగాణ అంటూ భారీ నినాదాలతో తరలివెళ్లారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అంటున్నారు.

## మేడ్చల్ పట్టణంలో ఇఫ్తార్..



మేడ్చల్ పట్టణంలో మంగళవారం రాత్రి నిర్వహించిన ఇఫ్తార్ విందులో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జి మైనంపల్లి హన్మంతరావు, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. -మేడ్చల్, ఏప్రిల్ 2

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం..

మల్కాజిగిరి, ఏప్రిల్ 2: రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఏఎస్ రావు నగర్‌లో జరిగిన కార్యక్రమంలో అల్వాల్ ప్రెస్ క్లబ్ నాయకులు శ్రీనివాస్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో విరాసత్‌అలీ, డాక్టర్ వీవీ రావు, అల్వాల్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి, సలహాదారు అస శ్రీరాములు, జేపీసీ సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పల్లె మల్లేశ్, కోశాధికారి చంద్రశేఖర్, కరణం శివకుమార్, నరసింహ, దీపక్ , తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో దూకి వ్యక్తి బలవన్మరణం

మేడ్చల్, ఏప్రిల్ 2 : మద్యానికి బానిసై, అనారోగ్యం పాలైన ఓ వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...ఆంధ్రప్రదేశ్‌లోని కోనసీమ జిల్లాకు చెందిన బొందల జగదీశ్(30), బొందల అరుణ బతుకుదెరువు బాటలో మేడ్చల్‌కు వచ్చి, కిందిబస్తీలో నివాసం ఉంటున్నారు. జగదీశ్ మద్యానికి బానిసై గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయన సోమవారం అర్ధరాత్రి 12.30 గంటల ప్రాంతంలో ఎవరి చెప్పకుండా ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు చుట్టు పక్కలా వెతుకుతుండగా ఒక వ్యక్తి చెరువులో దూకినట్టు స్థానికులు చెప్పారు. అయితే చెరువు వద్ద ఆయన కోసం వెతకగా ఆచూకీ లభించలేదు. మంగళవారం ఉదయం చెరువు వద్దకు తిరిగి రాగా మృతదేహం పైకి తేలియాడుతూ కన్పించింది. స్థానికుల సమాచారం మేరకు చెరువు వద్దకు వచ్చిన పోలీసులు మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## జీవీఆర్ ఆత్మీయ పురస్కారాలు ప్రదానం




ముషీరాబాద్, ఏప్రిల్ 2 : జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో వివిధ రంగాల ప్రముఖులకు జీవీఆర్ ఆత్మీయ పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచారి ముఖ్యఅతిథిగా విచ్చేసి.. వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న రామరాజు లక్ష్మి, వి.వి.రాఘవరెడ్డి, శ్రీమల్లిక్, తిరుమలేశ్వరావు, సినీ నటి రాగిణి, నృత్య గురువులు కె.నిర్మల, అపర్ణలకు పురస్కారాలను అందచేశారు. లయన్ చిల్లా రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సి.రామకృష్ణ, లంక లక్ష్మీనారాయణ, రామరాజు శ్రీనివాసరావు, కొండపాక కృష్ణమాచార్య, గిడుగు కాంతికృష్ణ, కె.విజయలక్ష్మి, వి.శైలజ, జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ చైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి, ఎస్.రామసుబ్రహ్మణ్యం నృత్యకళాకారులు ఐశ్వర్య, శిరీష పాల్గొన్నారు.

# తైబజార్ వేలం పాట వసూళ్లలో నిర్లక్ష్యం..!

- గడువు ముగిసినా డబ్బులు చెల్లించని నిర్వాహకుడు
- రూ.9 లక్షలకు పైచిలుకు మొత్తం బకాయి

మేడ్చల్, ఏప్రిల్ 2 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ తైబజార్ వేలంపాట మొత్తం వసూళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గడువు తీరినా వేలం పాటలో పాడిన మొత్తం చెల్లించకున్నా చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో మున్సిపాలిటీ ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తుంది. వివరాల్లోకి వెళితే...గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ తైబజార్‌ను వసూలు చేయడానికి గత ఏడాది వేలంపాట నిర్వహించారు. ఆరుగురు వేలం పాటలో పోటీ పడగా బేరి శంకర్ అత్యధిక మొత్తం రూ.15.10 లక్షలకుపాడి దక్కించుకున్నాడు. ఆయనకు అధికారులు మే 1, 20023 నుంచి మార్చి 31, 2024 తైబజారు వసూలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



### రాబట్టింది అంతంత మాత్రమే..

తైబజార్ పాట పాడిన వ్యక్తి నుంచి అధికారులు రాబట్టింది మాత్రం అంతంత మాత్రమే అని తెలుస్తుంది. అడ్వాన్స్‌గా రూ.1లక్షతోపాటు మరో రూ.4.50 లక్షలు మాత్రమే వసూలు చేశారు. ఇంకా రూ.9.60 లక్షలు చెల్లించాల్సి ఉన్నట్టు సమాచారం. సాధారణంగా అయితే మున్సిపాలిటీ అధికారులు తైబజార్ నిర్వాహకుల నుంచి పాడి మొత్తాన్ని గడువుకు మూడు నెలల ముందే వసూలు చేస్తారు. కానీ..రాజకీయ ప్రాబల్యమో, ఉదారత్వంగా వ్యవహరించారో తెలియదు కానీ గడువు ముగిసినా వసూలు చేయలేకపోయారు. చివరి వరకు కిమ్మనకుండా ఉండి మార్చి నెలలో మాత్రం వేల పాటలో పాడిన మొత్తాన్ని చెల్లించాలని నోటీసులు జారీ చేశారు. అయితే మార్చి 31కి గడువు ముగిసిపోయింది. పాడిన మొత్తంలో కనీసం వసూలు చేసిన మొత్తం 50 శాతం కూడా దాటలేదు. ఆస్తి, ఇతరత్రా పన్నుల వసూళ్లలో నిక్కచ్చిగా వ్యవహరించే అధికారులు ఈ విషయంలో మాత్రం ఉదారంగా వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### చెక్ ఇచ్చి...గడువు కోరాడు..

తైబజార్ వేలం పాట మొత్తం మున్సిపాలిటీకి జమ కాకపోవడంపై కమిషనర్ రాములును వివరణ కోరగా ఇంకా పూర్తిగా వసూలు కాలేదని తెలిపారు. బకాయి వసూలు కోసం నోటీసులు ఇచ్చామని తెలిపారు. నిర్వాహకుడు చెక్ ఇచ్చి, కొంత సమయం కోరారని, త్వరలో మొత్తం వసూలు చేస్తామని చెప్పారు.

**IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE AT JANGAON**

**O.S. No. 172 of 2023**

Between :
Erugu Prakash .....Plaintiff
And
Varkuppala Venkat Raju & Ors ....Defendants

**NOTICE**

To
**D1:** Varkuppala Venkatraju, S/o. Srinivasulu, aged about 35 years, Occ: P. Employee, R/o. H:No: 3-10-1/648, Nehru Nagar, Mallapur, Kapra mandal of Medchel -Malkajigiri District.

Please take the notice that the above mentioned named Plaintiff has filed a suit for Perpetual Injunction against you and other defendants before the Hon'ble court. That the above suit was adjourned from time to time for your appearance Finally the above suit was posted on 08/04/2024 for your appearance, on that day you have to appear before the above said Hon'ble court at 10:30 a.m along with counsel or party in person otherwise the matter will be decided ex-parte.

//BY COURT ORDER//
Dated: 03/04/2024,
Place: Jangaon,
Sd./- **AKULA SREENIVAS,** M.A., B.COM.,LLM.
Advocate, Jangaon.
Cell: 8500379536.